

ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

నవతెలంగాణ - మహమ్మదాబాద్

మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని చెందిన చిట్యాల నవనీత,కంచింపల్లి గ్రామానికి చెందిన కురువ సూరమ్మ అనారోగ్యంతో మరణించారు.విషయము తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తాను అందుబాటులో లేకపోవడంతో మహమ్మదాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి ద్వారా మృతుల కుటుంబాలకు రూ.5 వేల రూపాలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కంచింపల్లి సర్పంచ్ ఆంజనేయులు టిఆర్ఎస్ నాయకులు అశోక్ రెడ్డి, రాజేశ్వర్,అడివయ్య, రాజు గౌడ్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.



వివక్షలో మహిళ

- కులపీడనలో నలుగుతున్న స్త్రీలు
- అక్షరాస్యత ద్వారానే ఉన్నత శిఖరాలకు
- స్వతంత్ర్య దేశంలో .. మహిళాబిల్లుకు మోక్షం కరువు
- అవకాశాలొస్తే.. ఆకాశమే హద్దుగా...

ఆకాశమే హద్దుగా పురుషుల కంటే ఉన్నతంగా ఎదిగే అవకాశాలు మహిళలకు అధికంగా ఉన్నాయి. కుటుంబం మొదలుకొని కులపీడన దాక వీరిని అడుగడుగునా అడ్డుకుంటున్నాయి. చికాగోలో జరిగిన కార్మిక పోరాటం మొదలుకొని నేటి వరకూ అనేక హక్కులను మహిళలు సాధించుకున్నా.. పురుషాదిక్యం సమాజంలో అవి అమలు కావడం లేదు. స్వతంత్ర్య దేశంలో సగభాగమున్నా... మహిళా బిల్లు మాత్రం అమలుకు ఆమోదం పలకడం లేదు. పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలని పలు మహిళా మేదావులు కోరారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహిళలు లేకుండా సమాజమే లేదు. అలాంటి స్త్రీలను గౌరవించడం కర్తవ్యంగా ఉండాలి. అందుకే ప్రతి ఏటా మార్చి 8న మనం అంతర్జాతీయంగా మహిళాదినోత్సవాన్ని చేసుకుంటున్నారు. పురుషుల కంటే అధికంగా సమాజ నిర్మాణంలో మహిళలు భాగస్వాములౌవుతున్నారు. అయినప్పటికీ వారిపట్ల నేటికీ చిన్నచూపు ఉంది. స్త్రీ అంటేనే గౌరవించని మన దేశంలో వీరిని కులవివక్ష పట్టి పీడిస్తోంది. నాలుగు గోడల మధ్యే ఉండాలనే విధంగా చూస్తున్నారు. అయినా రాజకీయ,రక్షణ, సైనిక, శాస్త్ర ప్రయోగాలలో వీరు ముందు వరసలోఉన్నారు. 1908లో అమెరికాలో 15 మందితో మొదలైనా కార్మిక ఉద్యమం విజయవంతమైయ్యింది.పనిగంటలకు తగ్గించాలని ఓటు హక్కు కల్పించాలనే కోరికలు నెరవేరే దాక ఉద్యమాన్ని వీడలేదు.హక్కుల విజయం తర్వాత 1909 మార్చి 8 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు. . ఇంత ఆధునిక సమాజంలో ప్రీతి మరణం సమాజానికే అవమానం. చావు లోనూ... సమాజం కులపరంగా స్పందించడం దురదృష్టకరం. సీనిమా రంగం లోనూ.. వీరిపట్ల అసభ్య వేశాదరణ చేసి కించపరుస్తున్నారు. అందుకే ప్రతి స్త్రీ ఎదురుకుంటున్న వివక్షను రూపుమాపాలంటే... విద్యావంతులు కావాలి.

మహిళా దినోత్సవాలతో సరిపెట్టరాదు.



ప్రత్యేకంగా ఒక రోజు మహిళా దినోత్సవం జరుపుకోవడం కాదు. ప్రతిరోజు మహిళలకు ప్రత్యేకమైన రోజే. ఆరోగ్యకరంగా ఉంటుంది. బందాలు ,బాంధవ్యాలు బలంగా తయారవుతాయి. తద్వార సాంప్రదాయాలు సంస్కృతి కొనసాగుతోంది. గతంలో కంటే ఇప్పుడు కొంత మేరకు స్త్రీ, పురుషులు సామానంగా ఉండటం సంతోష కరం. అయితే ఇప్పటికీ తమ అభిప్రాయాలను తెలియజేయడానికి వెనకాడు తున్నారు.కొన్ని ఇబ్బందికర విషయాలు సూటిగా చెప్పలేక పోతున్నారు.సరదాగా నవ్వుతూనే తమ అభిప్రాయాలను పంచుకోవాలి. దేశవ్యాప్తంగా జరుగుతున్న మహిళలపై ఘటనలను చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.

సందు అనిత,
ప్రయివేటు ఉపాధ్యాయురాలు, రాంనగర్ కాలనీ, నాగర్‌కర్నూల్

అక్షరాస్యత ద్వారానే మహిళలకు ఉన్నత శిఖరాలకు..



ఉద్యోగమైనా.. ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నా... మహిళలు చదవాలి. ఉన్నత చదువులే కాదు. వివిధ రంగాలలో వీరు రాణిస్తారు. టిఎస్సీ థామస్ అనే మహిళ అగ్ని-5 అంతరిక్షంలోకి విజయవంతంగా పంపారు. మహిళల శక్తి ఇంతకంటే రుజువు ఇంకేమి కావాలి.అన్ని రంగాలలో మహిళలు స్త్రీల కంటే ఏమాత్రం తక్కువ కారని నిరూపించారు. ఉద్యోగమే కాదు స్త్రీలు నిర్వహించే ఏరంగమైనా సమర్థవంతంగా నిర్వహిస్తారు. కంపెనీల నిర్వహణ, బ్యూటీషన్, ఆర్థిక లావాదేవీలు సైలెం వీరు చేయగలరు. వీరికి ఆంక్షలు గాకుండా స్వతంత్ర్య నిర్ణయాలు తీసుకునే ఉండాలి. అప్పుడే వారి సత్తా ఎంటో మనకు తెలుస్తోంది

డాక్టర్ విజయ,
అసిస్టెంట్ ప్రొఫెసర్, నాగర్‌కర్నూల్ డిగ్రీ కాళాశాల

పూర్వ కాలం నుంచి ఆదిమ కాలం వరకు తప్పని వివక్ష



చికాగో నగరంలో 1830లో కార్మికులతో పాటు మహిళలు ఉద్యమి ంచారు. పనిగంటలు, ఉద్యమాల ద్వారానే ఓటు హక్కును సాధించు కున్నారు.నాటి నుండే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కుం టున్నాం. కుల, మత,ప్రాంతంతో పాటు మహిళలకు సైతం వివక్షకు గుర వౌతు న్నారని ఆరోపించారు. ఏండ్ల తరబడి మహిళా రిజర్వేషన్ బిల్లు నేటికీ లోక్ సభలో ఆమోదం పొందడం లేదు. మహిళల వెనకాల భర్తలుండి అడ్డుకోవడం దారుణం. సమాజంలో సగ భాగం ఉన్న నేటికీ దిశ, ప్రీతి హత్యలు జరగడం దారుణం. పురుషాదిక్య సమాజంలో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలు చేయడానికి ముందుకు రావాలి.

చంద్రకళ,
అంగన్‌వాడీ టీచర్, తెలకపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

సమసమాజంలోనే స్త్రీకి స్వేచ్ఛ



మనం ఉంటున్నది అసమానతల సమాజం, ఇక్కడ పులి, మేకను ఒకే దగ్గర ఉంచి క్షేమంగా ఉండాలని చెబితే మేకను పులి చంపేస్తుంది. అసమానతలు ఉన్న దేశంలో మహిళలకు ఆర్థిక రాజకీయ స్వేచ్ఛ లేకుండా వీరు స్వేచ్ఛగా ఎలా బతకుతారు. అందుకే సమానత్వం కోసం మహిళలు పోరాటాలు చేయాలి. ఈ దేశ సంపద అందరికి సమానంగా వస్తేనే... మహిళలకు స్వేచ్ఛ అధికారాలుంటాయి. అందుకే మహిళలు హక్కుల కోసం పోరాటాలు చేయాల్సింది. స్త్రీలు పురుషాదిక్య దిక్కారణ కోసం ఐక్య పోరాటాలు చేయాలని కోరుతున్నాం.

గీత, ఐద్వా రాష్ట్ర నాయకురాలు,
నాగర్‌కర్నూల్

ఆరోగ్య పరిరక్షణలో మహిళలు జాగ్రత్తలు పాటించాలి



ఆరోగ్యం విషయంలో మహిళలు అతిజాగ్రత్తగా ఉండాలి. స్త్రీల ఆరోగ్యమే కుటుంభ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా వీరు తీసుకొనే ఆహారం పుట్టబోయే బిడ్డల జీవిత కాలం ఉంటుంది. అందుకే గర్బిణీలు, బాలింతలు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ప్రతి ఆహారంలో కల్తీ ఉంటుంది. కల్తీకి దూరంగా ఉండాలి. పాలు, కూరగాయలు, పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలు బలిష్టంగా ఉంటారు. ఈ మధ్య కాలంలో 30 ఏళ్లకే తల్లులు అనారోగ్యబారిన పడుతున్నారు. కాన్సర్ మహమ్మారితో మరణిస్తున్నారు. ముందుగా పసిగట్టి పరీక్షలు చేయించుకుంటే కాన్సర్ నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా స్త్రీలు, మానసికంగా,శారీరకంగా, ఆరోగ్యకరంగా ఉండాలంటే ఎక్సర్‌సైజ్ తప్పనిసరిగా చేయాలి. స్త్రీలు చదువుతో విజ్ఞానం పెంచుకోవాలి.

డాక్టర్ ప్రతిభ,
సుశృత ఆసుపత్రి, మహబూబ్‌నగర్

అన్ని రంగాలలో స్త్రీలు ముందు వరుసలో ఉండాలి



స్త్రీలు అన్ని రంగా లలో ముందు వరుసలో ఉండాలి. వీరు పురుషులతో సమా నంగా ప్రజా సేవ, చేయ గలరు. శాస్త్ర సంకేతిక రంగా లలోనూ.. వీరుపై చేయి సాధిస్తారు. దేశ ప్రధానిగా రక్షణ శాఖలో కీలకమైన బాధ్యతలు చేపట్టిన మహిళలకు ఇక అడ్డు ఏముంది. ఉద్యోగ, ఉపాధితో పాటు రచన, కళా రంగాలలోనూ.. వీరు ముందు వరసలో ఉన్నారు. కుటుంబాన్ని పోషించడమే కాదు.... ఆర్థిక సముపార్జనలోనూ...వీరు ముందు వరసలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే చేయూతతో వీరు మరింత ఉన్నతి సాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

స్వర్ణ సుధాకర్‌రెడ్డి,
జడ్పీ చైర్‌పర్సన్, మహబూబ్‌నగర్

వింజమూర్ హెడ్మాస్టర్ పై ఆర్ఎస్ఎస్ మూక దాడులను ఖండించండి :జేపీసీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కోయిలకొండ మండలం వింజమూర్ ప్రభుత్వం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై ఆర్ఎస్ఎస్ మూక దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో కోయిలకొండ మండలము వింజమూరు హెడ్మాస్టర్ పై సోమవారం ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివారశక్తులు ఉదయమే ప్రార్థన అనంతరం పాఠశాలలోకి చొచ్చుకొని వెళ్లి హెడ్మాస్టర్ వి కురుమూర్తి పై అకారణంగా దాడికి పాల్ప పడడాన్ని ఖండిస్తూ స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. స్వేచ్ఛ జేఏసీ నాయకులు పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు నాగభూషణం, కళాకారుల వేదిక జక్క గోపాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల్, టిఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు పద్మ ,సిఐటియు నాయకులు చంద్రకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ మాట్లాడుతూ వింజమూర్ హైస్కూల్లో పనిచేస్తున్న వి. కురుమూర్తి హెడ్మాస్టర్ పై ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివారశక్తులు స్థానికుడు నాగరాజు ఆధ్వర్యంలో 30 మంది మూకగా వచ్చి స్కూలుకు సంబంధించిన కాగితాలు ఇవ్వాలని అకారణంగా అవమానపరుస్తూ అసభ్యంగా మాట్లాడుతూ కించపరిచారని ఆరోపించారు. దౌర్జన్యంగా మూకదాడులకు పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు .బాధితుడు వీ. కురుమూర్తి కూడా మాట్లాడుతూ అకారణంగా తనపై దౌర్జన్యపూరితంగా వచ్చినవారు అవమానపరిచారని తెలిపారు. వాస్తవాలు నిజాయితీతో కూడిన అభ్యుదయ భావజాలం ఉన్న వారిని అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఇందులో స్వేచ్ఛ జేపీసీ నాయకులు ఈశ్వర్ నందు ,భాను ప్రసాద్, మొగిలి, జెవివి వెంకటస్వామి ,పాషా,మహేష్ గౌడ్ ,అంజలయ్య గౌడ్, తిరుమలయ్య,రాజకుమారు, వెంకటేష్ పాల్గొన్నారు.

కల్యాణం ..కమనీయం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ తిరుపతి, కలియుగ వైకుంఠం, కొలిచిన వారికి కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మన్యంకొండ అలివేలు మంగతాయారు కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ గారి సతీమణి శారద ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అలివేలు మంగతాయారు కల్యాణోత్సవం సందర్భంగా ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి శారద పాల్గొన్నారు. అనంతరం అలివేలు మంగతాయారు కల్యాణోత్సవం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.మన్యంకొండ వెంకన్నను మొక్కితే తిరుపతికి వెళ్లిన ఫలం దక్కుతుందని భక్తుల నమ్మకమని... తవ్వని కోనేరు, చెక్కని పాదాలు, ఉలి ముట్టని విగ్రహంతో ప్రసిద్ధి గాంచిన మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ, కర్ణాటక, మహరాష్ట్రల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తారని శారద పెర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన్యకొండ క్షేతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆమె తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల కోసం డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, స్నాన ఘట్టం, భక్తులకు విడిది గృహాలు సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. త్వరలో రోప్ వే నిర్మాణం వల్ల భక్తులకు మరింత సౌకర్యంగా ఆహ్లాదంగా ఉండనుందన్నారు. అలివేలు మంగతాయారు, వెంకటేశ్వర స్వామి దీవెనలతో ఈ ప్రాంత ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అలహరి మధుసూదన్, దేవాదాయక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, ఎంపీపీ సుధాశ్రీ రాఘవేందర్ గౌడ్, రైతుబంధు మండల కో- ఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, మన్యంకొండ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమానత్వంలో అసమానత

ఆదవారిపై ఎందుకు కక్ష- నాదు ఎవరు చూపిరి వివక్ష
అంబరాన్ని అందగలదు- అవకాశము అందిస్తే చాలు
మాతృస్వామ్య వ్యవస్థలో మహిళ రాజ్యమేలింది
పురుషునితో సమానంగా ప్రతిభ తాను చాటింది
అభివృద్ధి పథంలోన అడుగులు జత కలిపింది
నేర్పుగా మహిళలు ఉంటేనే మార్పు అన్నది వస్తుంది
చైతన్యం కొరవడితే ప్రగతి కుంటు పడుతుంది
అవని లోన సగం నువ్వు అభివృద్ధిలో సగం నువ్వు
నీవు లేక జగము లేదు నీవు లేని జననం లేదు
నీది శ్రమకు విలువ లేదు నీకు రక్షణ లేనె లేదు
అందుకే నిప్పుకు జ్వరం ఉంటేనే
గుప్పున మంట వస్తుంది
నీటికి చలనం ఉంటేనే ఏటికి వరదొస్తుంది
మట్టి పిల్ల విరుచుకుని మొక్క బయటకు వస్తుంది
సందు దొరుకుతే చాలు వెలుగు దూసుకొస్తుంది
సమాజాన వ్యత్యాసం సరి చేయగా ఉద్యమించు
- లలిత భీమయ్య, కేతేపల్లి.

హోలీ రంగేలీ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

హెూలీ సంబరాలతో స్నేహన్ని ప్రజలకు మరింత దగ్గరకు చేర్చి, ఆనందాలను పంచుతుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. మంగళవారం హోలీ పండుగ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు తనిఖీ చేశారు. తెలంగాణ చౌరస్తాలో జర్నలిస్టులతో కలసి హోలీ సంబురాలలో పాల్గొని మాట్లాడారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయానికి చెందిన ప్రాచీన ప్రముఖ పండుగ అని,చెడుపై మంచి విజయాన్ని సాధించడాన్ని కూడా సూచిస్తుందన్నారు. ఈ వేడుకలలో టూటౌన్ ఇనస్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జర్నలిస్టులు సాంబశివరెడ్డి, బస్వరాజ్, మధు,తిరుపతయ్య,వెంకటేష్,నరేందర్,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు కుల మతాలకు అతీతంగా మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు ఇంచార్జి ఎంపీపీ తిరుపతమ్మ రవి గౌడ్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి , సర్పంచులు నారాయణరెడ్డి , మంగమ్మ శ్రీనివాసులు,, గోపాల్ రెడ్డి గంజి శేఖర్ విజయ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపిటిసిలు యువజన సంఘం నాయకులు, యువకులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో హోలీ సంబరాలు కులమతాలకు సంబరాలు చేశారు. తిరుమలగిరి సర్పంచ్ కేస్, జగన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్,గాదిర్యాల్,నంచర్ల,జూలపల్లి, వెంకట్ రెడ్డిపల్లి, మంగంపేట్, ఆయా గ్రామాలలో మంగళవారం కులమత బేధాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా యువజన సంఘం నాయకులు ఘనంగా హెూలీ సంబరాలు గ్రామాలలో వీధిలలో ఆనందంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేఎం చంద్రకాంత్, ఎం శ్రీనివాసులు, వడ్ల బుచ్చయ్య చారి, ఏం రఘు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జడ్చర్లలో టీకెట్‌పై రచ్చ

- తెలంగాణ కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతున్న జడ్చర్ల నియోజకవర్గం.
- నేనంటే నేనే టికెట్ కోసం పోటాపోటీ
- తగ్గేదేలే అంటున్న.... ఆ ఇద్దరు నేతలు
- టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పోటీ ఎవరు ?





బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పైనే అందరూ చూపు ఎంతమంది పోటీకి సిద్ధమవుతారు. తెలంగాణ కాంగ్రెస్ లో అసంతృప్తి రాగం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.రాష్ట్రంలో సీనియర్ నాయకుల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు మారిపోయాయి. ఇక రాష్ట్రంలోని ఆ నియోజకవర్గ కాంగ్రెస్ లో అసంతృప్తి పెరిగిపోతుంది. ఒకరికి అంటే ఒకరు దీటుగా నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీలో ఆహ్వానించడం పలకరించడం ఎవరికి వారే యమునా తీరే మాదిరిగా కొనసాగుతుంది టికెట్ కోసం ఆ ఇద్దరు పోటీ కోసంవిశ్వప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఆ ఇద్దరిలో సీటు ఎవరికి దక్కుతుందో చూడాలి. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణుల్లో అయోమయ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ జనంపల్లి అనిరుద్ రెడ్డిలు రెండు వర్గాలుగా ఏర్పడి రాజకీయాలు చేయడం ఇందుకు కారణం. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అండతో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముందుకు సాగుతుండగా, టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మద్దతుతో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనంపల్లి అనిరుద్ రెడ్డి టికెట్ నాదే అంటూ ధీమాతో ఉన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో అన్ని మండలాల వారిగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. జనవరి 31న జడ్చర్ల పట్టణ కేంద్రంలో చేపట్టిన మ్యూజికల్ నైట్తో పాటు సంక్రాంతి పండుగ సందర్భం గా సెల్ఫీ విత్ రంగోలి పేరిట మహిళలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించడం ప్రత్యేక ఆకర్షణగా ఉంది.అయితే అనిరుద్ రెడ్డి చేపట్టిన రెండు వేర్వేరు కార్యక్రమాలకు పార్టీ శ్రేణులను భాగస్వాములను చేయకపోవడం చర్చనీయాంశం మారింది. సొంత ఖర్చులతో చేపట్టిన ప్రైవేట్ కార్యక్రమాలు అటుంచితే..2023 డిసెంబరులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థిని నేనే అంటూ అనిరుద్ రెడ్డి చెప్పుకోవడం నియోజకవర్గంలో బహిరంగ రహస్యంగా మిగిలి ఉంది. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనే దానిపై నియోజకవర్గంలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. జడ్చర్లలో సరియైన నాయకుడు లేకపోవడంతో ఎవరంబడి పోవాలి అని కార్యకర్తలు నిరుత్సాహపడుతున్నారు అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారికి మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నట్లు కొంతమంది కార్యకర్తలు అంటున్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తాను ఎమ్మెల్యే ఉన్నప్పుడు కార్యకర్తల కోసం ఫోన్లు చేసి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిసింది ఈసారి టికెట్ మనదే నాకు సహకరించాల్సిందిగా పార్టీ కార్యకర్తలకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నట్లు తెలిసింది. జడ్చర్ల టీపీసీసీ సంయుక్తకర్త పార్టీ కోసం నాటి నుండి నేటి వరకు పార్టీ బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు చేస్తూ పార్టీకి అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను అందిస్తున్నారు ఈసారి టికెట్టు మనకే వస్తుంది గెలుపు ధీమాతో ఉన్నట్లు సమాచారం. జడ్చర్ల కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా గ్రూపుల గోల మొదలైంది. బీజేపీ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వర్గంగా కొందరు పని చేస్తుండగా.. టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనంపల్లి అనిరుద్ రెడ్డి వర్గంగా ఇంకొందరు విడిపోవడం పార్టీలో ఆసక్తిని కలిగిస్తుంది.

నవతెలంగాణ
వనపర్తి
2
బుధవారం 8 మార్చి 2023

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పగలంతా చదువుకు వెళ్లి రాత్రిపూట సిద్ధం కావలసి ఉంటుందని, వేళా పాళా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు విమర్శించారు. కరెంటు పోయిన ప్రతిసారి ఏకాగ్రత దెబ్బతినడంతో పాటు చదువును పక్కన పెట్టే పరిస్థితి నెలకొందన్నారు. రాత్రిపూట, తెల్లవారుజామున కరెంట్ పోయి తిరిగి రావడానికి అరగంట, గంట సమయం పడుతుందని, ఈ లోపాల్ని సరిదిద్దాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5 నుంచి, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15 నుంచి, పాలిటెక్నిక్ పరీక్షలు ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం గంటల తరబడి చదవాల్సి వస్తుందని తెలిపారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి పలు నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి కరెంటు కోతలు అవరోధంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి ఆరంభంలోనే ఇలా ఉంటే పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా ఎలా ఉంటుందో తలచుకుంటేనే భయమేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి విజయ్, మహిపాల్, భాను సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థి ప్రతిభ



కొత్తకోట : పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో మంగళవారం బెల్టుగ్రేడింగ్ టెస్ట్‌లు నిర్వహించారు.ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బెల్ట్‌లు, సర్టిఫికెట్‌లను విద్యార్థులకు అందజేశారు.రాఘవ ఆరెంజ్ బెల్ట్ ను క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ కరాటే మా స్టర్స్, జాఫర్, సాధిక్, జీ.హరీష్‌యాదవ్, ఇంతియాజ్, సుమా, జహ ంగీర్, మంజునాథ్, శివరాజ్, అంజి, కురుమూర్తిలు విద్యార్థిని అభినందించారు.

మహిళలు రాణించాలి

- ప్రధాన న్యాయమూర్తి వీ. రజిని



వనపర్తి : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వనపర్తి సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వీ. రజిని పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమా జంలో మహిళల కోసం ఎన్నో వసతులు సమకూరాయని వాటిని సద్విని యోగం చేసుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతై నా ఉందని అన్నారు. భారత రాజ్యాంగం మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని సూచించారు. వరకట్న నిషేధం ఫోక్సో గృహింస నిరోధక చట్టం, ఆస్తిలో సమాన హక్కు తదితర ప్రత్యేక చట్టాలను వీరి కోసం రూపొందించారని వివరించారు. ఉచిత న్యాయ సేవలు మహిళ లందరికి అందించే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు సేవలందించిన పలువురు మహిళలను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, అంగన్వాడీ, గాయకురాలు, మహిళలు వేసిన బొడ్డెమ్మలు పాఠకులను ఆకట్టుకున్నాయి. ఈ సదస్సులో న్యాయవాదులు జీ.ఉత్తరయ్య ముదిరాజ్, పసుపుల తిరుపతయ్య , డేగల కృష్ణయ్య, జయలక్ష్మి లోకదాలత్ సిబ్బంది నాగరత్నమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేస్తేనే మద్దతు

- గుర్రం చెన్నకేశవరెడ్డి



కొత్తకోట : సీపీఎస్ రద్దు చేస్తేనే మద్దతు ఇస్తామని లేకుంటే ఉద్యమం చేపడు తామని పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు.మంగళవారం కొత్తకోట పట్టణకేంద్రంలోని పీఆర్టీయూ టీఎస్ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్-రంగారెడ్డి- మహ బూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ నెల 13న పోలింగ్ ఉంటుందని, ఉద యం 8 గంటల నుంచి సాయంత్రం4 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్‌కార్డ్‌లు పనిచేసేలా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోయిన వెంటనే హెల్త్‌కార్డ్‌లు పనిచేస్తాయని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే దిశగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, సరూర్ నగర్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు సూర చంద్రశేఖర్, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు జనుంపల్లి భక్తరాజ్,సూర సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు సునీల్ కుమార్,సంబారి బాలరాజు, లక్ష్మయ్య ,కొత్తకోట మండల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు, గౌరవ అధ్యక్షుడు మిద్దె సత్యనా రాయణ, జల్లి గోవిందు, మదునాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు పత్లావత్ వెంకటేష్ నాయక్, రామచంద్రయ్య, శాంతన్న, లక్ష్మయ్య, సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట సీఐని సస్పెండ్ చేయాలి

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్‌యాదవ్



పెద్దమందడి : శివ యాదవ్‌పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్‌యాదవ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పైన సోషల్ మీడియాలో వైరల్ అయిన పోస్ట్ పట్ల కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి తీరుకు నిరసనగా బాధితుడు శివయాదవ్‌కు అఖిలపక్ష జిల్లాయాదవ సంఘం మద్దతుగా ఉంటుందని పేర్కొన్నారు. బాధితుడికి అండగా ఉండి యాదవ సంఘం మరో పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. బాధితుడి పట్ల సీఐ తీరును ఖండిస్తూ వెంటనే సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోయాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షుడు కొత్త గోల కృష్ణయ్య యాదవ్, వనపర్తి మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, వనపర్తి యాదవ సంఘం టౌన్ అధ్యక్షుడు ఏర్పుల, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిడి రాజు, జిల్లా యాదవ సంఘం కార్యదర్శి కొత్తకోట యుగేందర్, జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పునూరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన అబ్దుల్ వహీద్ (52) అల్వాల గ్రామంలో వంటపని ముగించుకుని కొత్తకోటకు తిరిగి వస్తుండగా మోజర్ల వద్ద అతను ప్రయాణిస్తున్న టీవీఎస్‌కు ట్రాక్టర్ ఢీకొంది. దీంతో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పొగాకు విశ్వేశ్వర్ బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం చేశారు. కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండీ సాధిక్ మరో రెండువేలు అందించారు. వనపర్తి ఏరియా ఆసుపత్రి మార్చురీ వద్ద సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రహీం, కోఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, టీఆర్ఎస్ నాయకులు ఎండీ బాబా, కరాటే నబీ, అలీ బాబా, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రషీద్, హిదాయత్ తదితరులు పాల్గొని ఎండీ వహిద్ పార్థీవదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంబరాన్నంటిన 'హోలీ' సంబురాలు


వనపర్తిలో..


వనపర్తిలో..


పెబ్బేరులో..


పెబ్బేరులో..

నవ తెలంగాణ - వనపర్తి /పెబ్బేరు/పాన్‌గల్

వనపర్తి జిల్లాకేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హెూలీ పండుగను ప్రజలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. స్థానిక రాజీవ్ చౌరస్తాలో హోలీ పండుగ వేడుకలను రాజారామ్ ప్రకాష్ ఆధ్వర్యంలో డప్పు, వాయిద్యాలు ఆటపాటలు, నృత్యాలతో వేడుకలు మిన్నంటాయి. ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాష్, నరసింహశర్మ, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడులు మాట్లాడుతూ హోలీ అత్యంత ప్రజాదరణ పొందిన ఉత్సవాల్లో ఒకటని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపు కునే పండుగ హోలీ అని పలువురు అభిప్రాయపడ్డారు. చలికాలం పోయి వచ్చే వేసవిలో వసంత ఋతువుకి ఆహ్వా నం పలికే వేడుక అని పేర్కొన్నారు. భౌతికమైన కామ, క్రోధ, మద, మాత్సర్యాలను మంటల్లో తగలబెట్టి మంచి జీవితం గడపటమే ఈ పండగ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ వేడుకల్లో గంధంసుమన్ ,బాలస్వామి నాయుడు, డప్పు నాగరాజు, శివకుమార్, శేఖర్, పవన్ ,దుర్గేష్ ,నవీన్ భాను ,శివ, రాకేష్, వంశీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

వనపర్తి జిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీ 27వ వార్డు, భగత్‌సింగ్ నగర్ 22వ వార్డులో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో లీ సం బురాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్య దర్శి ఏ లక్ష్మి, శివమ్మ, చంద్రమ్మ, జయమ్మ, రేణుక, లా వణ్య, సువర్ణ, యాదమ్మ, ప్రసన్న, కాలనీ మహిళలు, వారి కు టుంబ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్నారులు,మహిళలు, యువత సంబురాల్లో ముని గితేలారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యా నాయక్

పానగల్ : మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు వీధి వీధిలో తిరుగుతూ గిరిజన నృత్యాలు ఆటపాటలతో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.గిరిజనులు రంగులు చల్లుకొని నృత్యం, ఆటపాటలు, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. పండుగ సాంప్ర దాయాన్ని ఆ గ్రామ సర్పంచ్ శాంతమ్మ ప్రారంభించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యా నాయక్ మాట్లాడుతూ తరతరాలు నుంచి వస్తున్న గిరిజన సంస్కృతిని సాంప్రదాయ పద్ధతిని కాపాడుకోవాలని గిరిజనులకు సూచించారు. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు గిరిజల హక్కులను కాల రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజలకు ఇచ్చిన హామీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మ , ఉప సర్పంచ్ బుజ్జమ్మ వార్డు సభ్యులు మంగమ్మ పాల్గొన్నారు.


పాన్‌గల్‌లో..


పాన్‌గల్‌లో..

గ్రామ పంచాయతీ కార్మికుల..

బతుకులు చిద్రం

- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆందోళనలో కార్మికులు
- సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వేడుకోలు.



వీపనగండ్ల : గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు మురుగు కాల్వలు శుభ్రం చేయడం, నీటి సరఫరా, హరితహారంలో మొక్కల సంరక్షణ, వీధి రోడ్లను శుభ్రం చేయడం వంటి పనులు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో మల్టీపర్పస్ కార్మికులను నియమించింది . 500 జనాభా ఒకరు చొప్పున వారికి గౌరవేతనం నెలకు రూ.8500 చెల్లిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అంటువ్యాధుల బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటున్న గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ కార్మికులను అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీపనగండ్ల మండలంలో 14 పంచాయతీల్లో వాటర్‌మెన్, ట్రాక్టర్ డ్రైవర్,60 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరు వేకువజామున లేచి గ్రామాల్లోని చెత్తను శుభ్రపరుస్తూ.. వీధుల్లోని చెత్తచెదరాన్ని తొలగిస్తూ.. డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగును ఎత్తివేస్తూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తూ.. హరితహారం పథకం కింద నాటిన మొక్కలకు నీళ్లు పోసి బతికించడం, పొద్దస్తమానం గ్రామంలో పనులు చేపడ్తున్నా తమను పట్టించుకునే వారు కరువయ్యారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. కార్మికులకు మాస్కులు, బ్లౌజులు, సబ్బులు ప్రభుత్వం అందించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు.ఈ విషయాలపై పంచాయతీ కార్యదర్శులను అడిగితే తమ దగ్గర నిధులు లేవని మీరే కొనుగోలు చేసుకుని వాడుకోవాలని చెప్పడం జరుగుతుందని కార్మికులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ నిధుల నుంచి కనీస సౌకర్యాలు కల్పించే వెసులుబాటు ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. గ్రా మ పంచాయతీ కార్మికుల సేవలను మరువలేనివి అని పలువురు పేర్కొం టున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు సీఐటీయూ ఆధ్వర్య ంలో కార్మికులను సమీకరించి ఆందోళనలు నిర్వహించిన ఫలితం లేకపోయిందని కార్మికులు వాపోయారు. కనీస వేతనం రూ.26000 చెల్లించాలని, ప్రమాద బీమా, గుర్తింపుకార్డులు, ఆరోగ్య కిట్లు పంపిణీ చేయాలని కోరిన ఎలాంటి ప్రయో జనం లేకుండా పోయిందని తెలిపారు.పనిభారం తగ్గించాలని, దీనికి తోడు పాఠశాలలోని మూత్రశాలల్లో, మరుగుదొడ్లు శుభ్రపరచాలని ప్రభుత్వం కొత్త జీవో తీసుకువచ్చిఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి జీపీల్లో పనిచేస్తున్న కార్మికుల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రోజు కూలి రూ.300 కూడా లేదు..

గ్రామంలో వేకువజామున లేచి రోడ్లన్నీ ఊడ్చి, చెత్త చెదారం తొలగిస్తా. మురుగును తొలగించి, చెట్లకు నీళ్లు పోస్తా. పనికి తగ్గ వేతనం రాక కుటుంబ పోషణ భారంగా మారింది.

- ఈశ్వరమ్మ, బొల్లారం.



ఉద్యోగ భద్రత కల్పించాలి ..

గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అలవెన్సను ఆరోగ్య వైద్య సదుపా యాలను వసతులను కల్పించాలి.

- రాముడు



కనీస వేతనం చెల్లించాలి..

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకురూ.26వేల వేతనం ఇవ్వాలి.కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు, వసతులు కల్పించాలి.

-ఎండీరంజాన్, సీఐటీయూ, జీపీ కార్మికుల సంగం మండల అధ్యక్షుడు.

కనీస సౌకర్యాలు కల్పించాలి ..

గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం సబ్బులు, బ్లౌజులు, ఆరోగ్య కిట్లు ఇవ్వాలి.

- వజ్రమ్మ ,గోవర్ధనగిరి.



ట్రాక్టర్, బైకు ఢీకొని.. ఒకరు మృతి



పెద్దమందడి : ట్రాక్టరు బైకు ఢీకొని.. ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి పెద్దమందడి మండలపరిధిలో చోటుచేసుకుంది. పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దమందడి నుంచి మోజర్ల వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం.. మోజర్ల నుంచి పెద్దమందరం వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో వహీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలైన భాస్కర్ గౌడ్ ను చికిత్స నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.ట్రాక్టర్ యజమాని గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



ఆత్మకూరు : మండలంలోని శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో నిన్న రాత్రి సమయంలో వనపర్తి రోడ్-శ్రీరాంనగర్ రైల్వేస్టేషన్ల మధ్య దేవరపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తిని కర్నూల్ వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు ఢీ కొట్టడంతో ఆ వ్యక్తి తలపగిలి కాళ్లు, చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉండవచ్చని జీ. రామమకృష్ణ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గద్వాల తెలిపారు. ఎత్తు 5'-4" నలుపు రంగు బక్క పలచగా ఉన్నాడు. నెరిసిన తల వెంట్రుకలు చిన్నని మీసాలు ఉన్నాయని, క్రీమ్ కలర్ ఫుల్ షర్ట్, తెల్లని అడ్డ పంచ, నీలి రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. నడుముకు ఎర్రని మొలత్రాడు దానికి తాళం చెవి కలదు మెడలో ఎర్రని దారం దానికి పీరు? గుర్తు గల తాయత్తు కలదు. కుడి చేతికి కాషాయ రంగు దారం, కుడి చేతిపై జ్యోతి అని పచ్చబొట్టు ఉన్నది. మృతదేహం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో భద్రపర్చినట్లు తెలిపారు. ఆయన చుట్టుప్రక్కల గ్రామాలకి చెందిన వ్యక్తి అయి ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఎవరికైన మృతుని వివరాలు తెలిసినట్లైనచో గద్వాల రైల్వే పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు. సెల్. నెంబర్ 309067184, 9440700031

గడ్డివాములు దగ్ధం : లక్ష రూపాయల ఆస్తినష్టం



పానగల్ : గడ్డివాములు దగ్ధమై లక్ష రూపాయల ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన మండలంలో కేతేపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాధిత రైతు రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ప్రమాదవశాత్తు ఆకస్మాత్తుగా గడ్డివాములకు నిప్పంటుకుని గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పానగల్ ఎస్ఐ సహకారంతో అగ్నిమాపక కేంద్రం సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే గడ్డివాములు పూర్తిగా దగ్ధమైనట్లు రైతు తెలిపారు. గడ్డివాములు దగ్ధం కావడంతో దాదాపు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

వీరారెడ్డికి ఘన నివాళి

ఆత్మకూర్ : పట్టణంలోని బస్టాండ్ రోడ్ల వద్ద ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కే వీరారెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, బీసీ సెల్ నాయకులు కాజన్న , చాంద్ పాషా, గణేష్ , వెంకటన్న, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, శ్రీనివాసులు, మన్యం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కోడేరు

మండలంలోని జనుంపల్లిలో అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఫిరంగి దామోదర్ తండ్రి బక్కయ్య కుటుంబాన్ని ఎన్వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ పరామర్శించి రూ. 6వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేగ్రామానికి చెందిన ఏటిగడ్డి ఎల్లమ్మ భర్త మంత య్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. అదే గ్రామానికి చెందిన పర్ల గొల్ల మద్దిలేటి తండ్రి శేషయ్య అనారోగ్య కారణాలతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి సర్పంచ్‌శివారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివా సులు, ఇమాము, ఎన్వీ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ ఇంజమూరి దశరథం యాదవ్, పొడేళ్ల నిరం జన్, ఉషన్న, ప్రకాష్, రవి, మధు పాల్గొన్నారు.

అకారణంగా డయల్ చేసిన వ్యక్తిపై 14 రోజులు రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ- కోడేరు

మండలపరిధిలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన కురుమయ్య అను వ్యక్తి ఈ నెల 26న అర్ధరాత్రి పలుసార్లు డయల్ 100కు ఫోన్‌చేయగా పీఎస్‌కు చెందిన ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లు గ్రామానికి వెళ్లి సమస్య ఏమిటని అడగగా అతను తాగి దురుసుగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో చేసాడులే అని పలుసార్లు వెళ్లి వచ్చారు. తదుపరి 28న ఐదుసార్లు డయల్ 100కు చేశాడు. మార్చి 2న ఆరుసార్లు ఫోన్‌చేయగా పోలీసు వారు అక్కడికి వెళ్లి సమస్య ఏమిటని అడగగా, అక్కడికి వెళ్లినా కానిస్టేబుల్స్‌పై దురుసుగా ప్రవర్తించి, వారి విధులకు ఆటంకం కలిగిం చినారు. కానిస్టేబుల్ మత్రునాయక్ ఫిర్యాదుమేరకు దేవరపాగ కురుమయ్య అతడికి సహకరించిన దేవరపాగా కృష్ణయ్యలపై పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదైంది. అకారణం లేకుండా డయల్ 100కు ఫోన్‌చేసి, వెళ్లిన కానిస్టేబుల్‌లపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కల్గించిన కురుమయ్యను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. కారణం లేకుండా ఎమర్జెన్సీ సర్వీసు డయల్100కు ఫోన్‌చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

బాలగోపాల్ రెడ్డికి నివాళి



నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని ఆదివారం కార్మిక నాయకుడు బాలగోపాల్ రెడ్డి మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి బాలగోపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి పోరాటాల్లో చురుకుగా పాల్గొంటూ అన్యాయాలను ఎదురొడ్డి నిలిచిన వ్యక్తి అని ఈ ప్రాంత కార్మిక వర్గంకోసం అహర్నిశలు కృషిచేశారని ఆయన మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ హమాలి కార్మిక యూనియన్ అధ్యక్షుడు మజ్జిగ ఆంజనేయులు, నాయకులు బాలకృష్ణ, తిరుపతన్న, రఘు, కళ్యాణ్, లక్ష్మన్న, రంగన్న పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ



నవ తెలంగాణ- ఊట్కూర్

భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ రవన్న వర్ధంతి సందర్భంగా మార్చి 10న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ప్రజా పంథా మండల కార్యదర్శి పీ. రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్‌లోని శ్రామిక భవనంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా మండల కార్యదర్శి పీ. రామాంజనేయులు, డివిజన్ నాయకులు, జీ. వెంకట్ రెడ్డి గ్రామ కార్యదర్శి సిద్దు మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు, పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వరంగసంస్థలు సంక్షోభాలతో కూరుకో పోతున్నాయన్నారు. స్వదేశ, విదేశీ అప్పులు అంతకంతకు పెరిగిపోతున్నాయన్నారు. దేశప్రజలు పోరాడి సాధించుకున్న భారత రాజ్యాంగ, స్వేచ్ఛ స్వతంత్ర, లౌకిక ప్రజాస్వామిక, హక్కులు, 73 ఏళ్ల తర్వాత భారత పాలకవర్గాలు హరించి వేయబడుతున్నాయని ఆరోపించారు. ఆదాని అంబానీ లాంటి కొద్దిమంది కుబేరుల, అమెరికా సామ్రాజ్యవాదులు, పెట్టుబడి ఫైనాన్స్ క్యాపిటల్ దోపిడీదారులకే, ప్రాధాన్యతను కల్పిస్తూ దేశంలో ఫాసిస్ట్‌పాలన కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఉపసర్పం చ్ పోర్ల నర్సింహులు, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్, బాలక్షన్‌గౌడ్, రవి, పాల్గొన్నారు.

పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టేదాక పోరాడుతాం

నవ తెలంగాణ -ఊట్కూర్

రైతులకు సాగునీరు అందించే జీవో 69అమలు చేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టేదాక పోరాడుతామని జిల్లా జలసాధన సమితి కో-కన్వీనర్ హెచ్.నర్సింహ అన్నారు మంగళవారం మండలపరిధిలోని బిజ్వార్‌లో ఆయన మాట్లాడుతూ.. జీవో69ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ 23 మే 2014 జారీచేశారని, విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం 69 జీవో రద్దుచేసి నారాయణపేట జిల్లా రైతుల నోట్లో మట్టి కొడుతుందని ఆరోపిం చారు. ఈ జీవో అమలు చేస్తే జిల్లా రైతులకు లక్షఎకరాలకు సాగునీరుందుతుం దన్నారు. ఉట్కూర్ (19625), మక్తల్ (6158), నారాయణపేట (9143), ధన్వాడ (1197), దామరగిద్ద (10141), దౌల్తాబాద్ (10528), కోస్గి (14642), మద్దూర్ (17558), బొంరాస్‌పేట (6932), కొడంగల్ (4085) మండలలోని ఆయాఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సాగునీరు సాధించేందుకు జిల్లాలోని విద్యావంతులు, మేధావులు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలం దరూ పోరాటం చేసి జిల్లా రైతులను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. పాలకులు జిల్లా రైతులను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. పాలమూ రు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కేవలం తాగునీటి ప్రాజెక్ట్ అని సుప్రీం కోర్టు చెప్పిన పాలమూరు ఎత్తిపోతల ద్వారా పేట జిల్లాకు సాగునీరు ఇస్తామ నడం మరోసారి మోసం చేయడమే అన్నారు. 69 జీవో అమలు చేసి పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారానే పేట జిల్లా రైతులకు సాగునీరు అం దించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హన్మంతు, రామాం జనేయులు, తాయప్ప, మ్యాకలి అంజి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు..



నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని కాంగ్రెస్, బిజెపిలకి సంబం ధించిన 40 మంది కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు గ్రామ సర్పంచ్ గాజుల లక్ష్మీదేవిస్వామి తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ని యోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ సంబురాలు



కందనూలులో..



తెలకపల్లిలో..

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని హోలీ పండుగసంబురాలను ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తేడాలు లేకుండా వివిధ రాయకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు, చిన్నారులు, యువకులు, మహిళలందరూ ఒకరొకొకరు రంగులు చల్లుకొని సంబురాలు చేసుకున్నారు. జిల్లా ప్రజలకు సప్తరంగులవలే ప్రేమ సౌభాగ్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూలీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ పి ఉదయ్ కుమార్ కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ క్యాంపు ఆఫీసలో హెూలీ వేడుకలు చూడముచ్చటగా సాగాయి. ఎస్పీ కే మనోహర్, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, వివిధ శాఖల సిబ్బంది, ఒకరొకొ కరు రంగులు చల్లుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో హెూలీకి అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ సప్తరం గులవలె ప్రతి ఒక్కరి జీవితం ఆనందంగా అష్టఆయురారోగ్యాలతో సుఖసంతో షాలతో ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో చిన్నారులు వివిధ వర్గాల ప్రజలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తిమ్మాజీపేట: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో హోలీ పండుగసం బురాలు ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్ యువతకి ప్రత్యేకాకర్షణగా నిలిచి వారిలో నూతనోత్సాహం కల్పించారు. ఈ సందర్భంగా వారు మండ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. ఈ హోలీపండగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని జరుపుకునే పండగ భారతదేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా అన్ని కుల, మత, ప్రాంతాలకతీతంగా ప్రజలు జరుపుకో వడం శుభప్రదమని, ఆనందాన్ని గడపడానికే కాక ఐక్యత సోదరభావాన్ని పంచుకోనే ఆనంద సమయం ఈ హోలీ అని సందేశానిచ్చారు. హోలీ వేడుకల్లో ముఖ్యాతిథి గా మాజీ ఎంపీపీ జయ లక్ష్మి పాల్గొని సందడి చేసి, అనంతరం రాసాయనిక రం గులని వదిలేద్దాం, సహజమైన రంగులని వాడదాం, రంగుల పండగని ఆనందం గా జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ డైరెక్టర్ హుసే ని, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు మిదింటి సురేందర్, మాజీ అధ్యక్షుడు స్వామి, లింగం, కొళ్ల రాజు, గౌవర్ధన్, వెంకటేష్, ప్రవీణ్, గోపికృష్ణ, దేవస్వామి, రమాకాం త్, శివ, శేఖర్, ఖండయ్య తదితరులు ఉన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో మంగళవారం హోలీ పండుగ సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కామదహనం అనంతరం మంగళవారం ఉదయం నుంచి చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హెూలీ పర్వదిన సంబురాలు నిర్వహించారు. హోలీ హోలీన రంగమౌలి చెమ్మకాయిలోలి ఏడాది కో దినముమౌళి చమ్మ కాయిలోలీ" అంటూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పాటలుపాడుతూ నృత్యాలు చేశారు. మొత్తం మీద హెూలీ సంబరాలు మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

వంగూరు: మండలంలో కేంద్రంలోని ప్రజలు మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెద్దలు, చిన్నారులు, యువకులు, మహిళలందరూ ఒకరొకొకరు రంగులు చల్లుకొని సంబురాలు చేసుకున్నారు.

నర్వ: వసంత రుతువు ఆగమనంతో వచ్చే తొలివేడుక హెూలీ సంబురాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా అంబరాన్ని అంటాయి. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ప్రజలు రంగుల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పెద్దలు, చిన్నారులు, యువకులు, మహిళలు అందరు ఒకరొకొకరు రంగులు చల్లుకొని సంబురాలు చేసుకున్నారు.

నవతెలంగాణ -గట్టు

మండలంలోని వివిధ గ్రామాల్లోని మంగళవారం హెూలీ సంబురాలు ఘ నంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం చిన్నారులు, యువకులు, మహిళలందరూ ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబురాలు చేసుకున్నారు.



తిమ్మాజీపేట:



తెలకపల్లిలో..



వంగూరులో..



గట్టులో..

ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

- అచ్చంపేటలో వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ -అచ్చంపేట



ఎంపీ రాములు





గువ్వల బాలరాజు

భారత రాష్ట్రసమితి అచ్చంపేటలో తీవ్రవిభేదాలు చోటు చేసుకుంటున్నాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు ఎంపీ రాములుకు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనె రీతిలో రాజకీయ రణరంగం నడు స్తుంది. ఎమ్మెల్యే బాలరాజు, ఎంపీ రాములు ఫోన్ చేసి నీవు, నీ కొడుకు భరత్ ప్రసాద్‌లు పద్దతి మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. అచ్చంపేటలో చుసుకుందాం.. అంటే చూసుకుందాం.. సవాల్ విసురుకున్నారు. సంబంధించిన కాల్‌రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. నాగర్‌కర్నూల్ జెడ్పీచైర్‌పర్సన్‌గా భరత్‌ప్రసాద్‌కు అవకాశం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అడ్డుకున్నాడని భరత్ ప్రసాదు పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆరోపించారు. ఏక్కడ పోగొట్టుకున్నామో..! అక్కడనే సాధించుకుం టామని ధీమాతో భరత్ అచ్చంపేటలో కార్యక్రమాలు చేస్తున్నాడు. మంచి, చెడు కార్యక్రమాలకు హాజరైతున్నారు. నల్లమల్లలో విస్తృతంగా పర్యటిస్తు న్నారు.. అందులో భాగంగానే మహా శివ రాత్రి పురస్కరిం చుకొని తన తండ్రి పోతుగంటి రాములు, భరత్ ప్రసాదు ఫొటోలతో బస్టాండ్ సమీపంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. జీర్ణించుకోలేని గువ్వల బాలరాజు వర్గీయులు ఆదివారం రాత్రి తొలగించారు. ఇది ముమ్మాటికి గువ్వల బాలరాజు అనుచరులు చేసిన పని అంటూ సోషల్ మీడియాలో భరత్‌ప్రసాద్ వర్గం వారు పోస్టులు పెడుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భరత్ ప్రసాదు అచ్చంపేట అభ్యర్థిగా బరిలో ఉంటారని ప్రచారం ముమ్మారంగా జరుగుతున్న సందర్భంలో ఈ ఫ్లెక్సీ రాజకీయ వెడికి వేదిక అయింది.

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నర్వ: నేడు మహిళలు పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాలలో దూసుకుపోతు న్నారు. అయితే నేటికీ పురుషాధిక్యత ప్రపంచంలో మహిళలు తీవ్ర వివక్షను, వేధింపులను, దాడులను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒక పురుషుడు ఉన్నత శిఖరాలు ఎదగడానికి కుటుంబమూ, సమాజం కూడా తోడ్పడతాయి. కానీ మహిళలు మాత్రం పురుష ప్రపంచం నుంచి అడుగడు గునా వివక్ష, సవాళుఎదుర్కొంటూ స్వశక్తితోనే ఎదగవలసివస్తోంది. నేటికీ చాలా ప్రాంతాలలో వారికి కనీసం కుటుంబ సభ్యులా తోడ్పాటు కూడా లభించడం లేదు. అనేక సమస్యలు, సవాళ్లు ఎదుర్కొంటూపైకి ఎదగాలని ప్రయత్నించే మహిళలకు ఉద్యోగాలలో, మంత్రివర్గాలలో, చట్టసభలలో సముచిత స్థానంకోసం పోరాడవల్సి వస్తోంది. మహిళలపై వివక్షకు ఇది అద్దం పడుతోంది. అయినప్పటికీ మహిళలు ఎవరికివా రు ఒంటరిపోరాటాలు చేస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటికీ పరిష్కారాలు మహిళల చేతిలోనే ఉన్నాయనే సంగతి వారు గ్రహించకపోవడంతోనే అనాదిగా వారు ఏటికి ఎదురీ దవలసి వస్తోందని చెప్పక తప్పదు. యావత్ ప్రపంచానికి మొదటి గురువు తల్లే. ఆ తల్లి మార్గదర్శనంలోనే ఎవరైనా ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టాలి. కనుక మ హిళలకు సమాన గౌరవం, సమానవకాశాలు కల్పించేవిధంగా తమపిల్లలకు బా ల్యం నుంచే నేర్పించగలిగితే క్రమంగా సమాజ ప్రవర్తనలో, ఆలోచన తీరులో మా ర్పులు మొదలయ్యే అవకాశం ఉంటుంది.

రైతులకు లక్షా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం మండల అధ్యక్షుడు పి శివశంకర్ డిమాండ్

నవతెలంగాణ- కోడేరు

మండలంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రైతులతో ధర్నా చేశారు. ధర్నా అనంతరం రైతుసంఘం మండల అధ్యక్షుడు పి.శివశంకర్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ మాలిక్ మాట్లాడుతూ.. రైతులకు ఏకకాలంలో లక్షా రుణమాఫీచేయాలని, అదేవిధంగా మండలంలో ఉన్న కౌలు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుబీమా సౌకర్యంకల్పిం చాలని కేంద్రప్రభుత్వం అవలం బిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను సవరించి రైతు పండించిన పంటకి గిట్టుబా టు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన ఎరువుల, యూ రియా ధరలను నియం త్రించాలని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంటవేయడానికి ముందు పెట్టుబడి సాయం కింద సకాలంలో బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించా లని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిజిటల్ పాస్‌బుక్‌ల పేరుతో ధరణి అనే వెబ్సైట్ తీసుకొచ్చారు. దీని ద్వారా రైతుల భూముల సర్వేనెం బర్లు ఆన్లైన్లో లేకపోవడం ద్వారా రైతులకు రైతుబంధు, రైతుబీ మాలు అందడం లేదని, ధరణిలో ఉన్న సాంకేతిక లోపాలను గుర్తించి వాటిని సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బాలయ్య, నాగేంద్ర, శ్రీను, రైతులు లక్ష్మీ, వెంకటయ్య, దేవమ్మ, భగవంతు, లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జమ్ములమ్మను దర్శించుకున్న జబర్దస్త్ యాంకర్



నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలో జమ్ములమ్మ అమ్మవారిని జబర్దస్త్ యాంకర్స్ చలాకి చంటి బ్రదర్స్, గుండుమూర్తి బ్రదర్స్ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మీడియా ఇన్ ఛార్జ్ గద్వాల కేశవ్ తదితరులు ఉన్నారు.

కళాశాల యాజమాన్యాన్ని సస్పెండ్ చేయాలి

- బీఎస్ఎఫ్ డిమాండ్

నవతెలంగాణ -కందనూలు

ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యాన్ని వెంటనే సస్పెండ్ చేయాలని, నిఖిత ఆత్మహత్యకు సంబంధించి పూర్తి విచారణ జరిపించాలని బీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అచ్చంపేట ఎస్సీగురుకుల పాఠశాలలో శనివారం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను రాత్రి సమయంలో చితకబాది గదిలో బంధించి దాడి చేశారు. కానీ అక్కడున్న ప్రిన్సిపల్, యాజమాన్యం ఎవరూ పట్టించుకోకపోవడం కారణంగా జిల్లాలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న నిఖిత అనే అమ్మాయి సీనియర్ల బాధ భరించలేక, తరగతిగదిలోనే చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. ఇంతటి దాకా రావడానికి కారణం అక్కడున్న ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయులు, వాచ్మెన్లు సరిగ్గా పట్టించుకోకపోవడమే అన్నారు. తెలంగాణ వస్తే అమ్మాయిలకు రక్షణ కలుగుతుందని ఉద్యమ సమయంలో నడుం బిగించి తెలంగాణ పోరా టంలో ఎంతోమంది అమ్మాయిలు పోరాడారని అన్నారు. కానీ నేడు అమ్మాయిలకి రక్షణ లేకుండా పోయిందన్నారు. దీనికి కారణం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ గురు కులాల్లో ర్యాగింగ్లకు వ్యతిరేకంగా సెమినార్లు సదస్సులు పెట్టకపోవడమే అన్నారు. గురుకుల విద్యాసంస్థలను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల బీఎస్ఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ -కృష్ణ

విలేకరిపై భౌతిక దాడికిదిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రెస్‌క్లబ్ స భ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులు సమావేశమై మాట్లాడుతూ.. మండలానికి చెందిన సూర్య దినపత్రిక విలేకరి నరసింహపై భౌతిక దాడికి దిగిన ఇటుక బట్టీ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రెస్‌క్లబ్ సభ్యుడు డిమాండ్ చేశారు. అక్రమంగా ఒండ్రు మట్టిని తరలించడాన్ని ప్రశ్నించిన విలేకరిపై భౌతిక దాడికి దిగిన ఇటుకబట్టీ యజమానులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జగన్నాథ్ నాయక్ డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

దగ్ధమైన పామాయిల్ తోట

మాగనూర్: మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన సర్పంచ్ నిర్మల మల్లారెడ్డి ఆరుఎకరాల వరకు పామాయిల్‌తోట అగ్నికి దగ్ధమైనట్లు సర్పంచ్ సోమవారం తెలిపారు. మొత్తం 12ఎకరాల పొలంలో పామాయిల్‌తోట వేయగా తోటకు డ్రిప్ సిస్టం ద్వారా నీరందించే విధానాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పామాయిల్‌తోటలో పత్తిపంట సాగుచేయగా పక్కపొలం రైతులు తమ పంట పొలానికి నిప్పంటించగా అదిగాలికి అంటుకుంటూ తమ పత్తిపంటకు నిప్పంటుకొని పత్తి పంట తోపాటు పామ్‌ఆయిల్ మొక్కలు పూర్తిగా దగ్ధమయ్యాయని వారు తెలిపారు. నష్టపోయిన పంట విలువ సుమారు రూ. 6 లక్షలు ఉంటుందని తెలిపారు. పంట దగ్ధమైన విషయాన్ని ఆర్టికల్చర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు స్పందించి నష్టపరిహారం రైతుకు చెల్లించే విధంగా సహకరించాలని వారు కోరారు.

